గురువులే సమాజ మార్గదర్శకులు



అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగంను సత్కరిస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు

సాక్షి,పాడేరు: డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురుపూజోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలు, కాలేజీల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఎంఈవోలు, హెచ్‌ఎంలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు మాట్లాడుతూ గురువులే సమాజ మార్గదర్శకులని కొనియాడారు. జాతి నిర్మాణంలో ఉపాధ్యాయులు కీలకపాత్ర పోషిస్తారని చెప్పారు. ఉపాధ్యాయుని స్థాయి నుంచి రాష్ట్రపతిగా ఎదిగి దేశ ఖ్యాతిని ప్రపంచ నలువైపులా విస్తరింపజేసిన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. మనిషిలో నెలకొన్న చీకటిని పారద్రోలి జ్ఞానాన్ని పంచే గురువుల సేవలను ఎన్నటికి మరువలేమన్నారు. ఉత్తమ ఉపాధ్యాయులను, రిటైర్ట్ టీచర్లను ఘనంగా సన్మానించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

గురుపూజోత్సవం సందర్భంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ దినేష్‌కుమార్ అధ్యక్షతన ఉత్తమ ఉపాధ్యాయులను గురువారం ఘనంగా సత్కరించారు. స్థానిక కాఫీ అతిథి గృహంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాలకు చెందిన గిరిజన విద్యార్థుల థింసా నృత్యం అలరించింది. జిల్లావ్యాప్తంగా విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తున్న 104 మంది హెచ్‌ఎంలు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జీటీలు,ఇతర ఉపాధ్యాయులకు కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ అమిత్‌బర్దర్, జేసీ డాక్టర్ అభిషేక్‌గౌడ్,ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర,అరకు ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం శాలువాలతో సత్కరించారు. జ్ఞాపికలతోపాటు ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు

హుకుంపేట: భావితరాలకు గురువులు దిక్సూచిగా నిలుస్తారని అరుకు ఎమ్మెల్యే రేగం మత్యలింగం అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంఈవో చెల్లయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజ దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గురువులు మంచి విద్యతో పాటు నైతిక విలువలు నేర్పించాలన్నారు. ఎంపీపీ కూడా రాజుబాబు,ఎంఈవోలు చెల్లయ్య,ఈశ్వరరావు,ఎంపిడీవో వెంకట్రావు,ఈవోపీఆర్డి అప్పలరాజు, సోషల్ మీడియ జిల్లా కన్వీనర్ సురేష్‌కుమార్ పాల్గొన్నారు.

అరకులోయ రూరల్: విద్యార్థులు సమజానికి ఆదర్శవంతులు కావాలని ఎమ్మెల్సీ డాక్టర్ కుంభా రవిబాబు తెలిపారు. మండల కేంద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన ఉపాధ్యాయుల దినోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు, కళాశాల సిబ్బంది, సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూసర్వేపల్లి రాధాకృష్ణ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు, వైస్ ప్రిన్సిపాల్ పట్టాసి చలపతిరావు, స్థానిక వర్తక సంఘం నాయకులు రాజు ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



హెచ్‌ఎం సుబ్రహ్మణ్యేశ్వరిని సత్కరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ అమిత్‌బర్దర్, జెడ్పీ చైర్‌పర్సన్ సుభద్ర, జేసీ అభిషేక్‌గౌడ్

దుంబ్రిగుడ/ముంచంగిపుట్టు/కొయ్యూరు/సీలేరు/జీకే వీధి/చింతపల్లి: మండలంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ ఎం.వి. స్వామినాయుడు, హెచ్‌ఎంలు కృష్ణారావు, సునీత, కేజీబీవీ ప్రిన్సిపాల్ భవానీ తదితరులు పాల్గొన్నారు.కొయ్యూరు మండలంలోని జరిగిన వేడుకలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన గదుతూరి వెంకట్రావు, పోతురాజు మురళీకృష్ణ, లోతా శ్రీరామలక్ష్మి, వసపరి లీలావతి, శ్యామల శకుంతల, దూసరి నాగమణి, గొల్లపల్లి రాజశేఖర్‌లను ఘనంగా సన్మానించారు. ఎంపీపీ బడుగు రమేష్ , జీసీసీ మాజీ చైర్మన్ ప్రసాద్, సీఐ వెంకటరమణ, ఎస్ఐ రామకృష్ణ, సర్పంచ్ సింహాచలం, ఆర్ఎస్ డీటీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.సీలేరులో జరిగిన వేడుకలో డీఏపీ పాఠశాల హెచ్‌ఎంను సన్మానించారు. గూడెంకొత్తవీధి మండలంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, ఉపాధ్యాయులు, కార్యకర్తలు పాల్గొన్నారు.చింతపల్లిలో జరిగిన వేడుకలో ఏపీటీఎఫ్ సంఘం ఆధ్వర్యంలో హెచ్‌ఎంలు పలాసి పండన్న, అప్పారావు, ఉపాధ్యాయుడు రామయ్యను సన్మానించారు. శశికుమార్, మోహనరావు, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.



గుత్తులపుట్టు హెచ్‌ఎం సింహాచలంను సత్కరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్, ఎస్పీ అమిత్‌బర్దర్, జేసీ అభిషేక్‌గౌడ్ తదితరులు

వై.రామవరం: మండలంలోని జరిగిన వేడుకలో పి.యర్రగొండ గ్రామ గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక అయిన హెచ్‌ఎం రాలుముర్ల నాగలక్ష్మి, ఉపాధ్యాయులు బంటు షీలా గీతాంజలి, సారపు తమ్మన్నదొర తదితరులు పాడేరులో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ దినేష్‌కుమార్ మీదుగా ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారికి స్థానిక ఎంఈవో కె.తాతబ్బాయిదొర అభినందనలు తెలిపారు.

గంగవరం/ఎటపాక: గంగవరం మండలంలోని జరిగిన వేడుకలో ప్రిన్సిపాల్ కృష్ణ, తహసీల్దార్ శ్రీనివాసరావు, ఏఎస్ఐ రజాక్, హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఎంఈవో–2 మల్లేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్దార్థదొర, సత్యవతి తదితరులు పాల్గొన్నారు. ఓజుబందలో ఉపాధ్యాయుడు చిన్న శ్రీనివాసరావును గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఎటపాకలో గురుపూజోత్సవం ఘనంగా జరిగింది.



డౌనూరు హెచ్‌ఎం ప్రభుదాస్‌ను సత్కరిస్తున్న అరకు ఎమ్మెల్యే మత్స్యలింగం, కలెక్టర్, జేసీ తదితరులు

మారేడుమిల్లి: మండలం నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన బాలురు ఆశ్రమ పాఠశాల హెచ్‌ఎం ఎం.రామరావు, ఉపాధ్యాయులు నీలయ్య, పెంటన్నదొరలను ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

రాజవొమ్మంగి: మండలంలోని జరిగిన వేడుకలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన కె.ఆషా, పి.శివ సతీష్, ఏ.సతీష్, కోటేశ్వరరావు, దుర్గాప్రసాద్, వరలక్ష్మి, సింహాద్రిరావు, రమేష్‌బాబు, రాజుబాబు, అప్పన్న, అమ్మాజి, సత్యనారాయణ, శ్రీనివాసురావు. మంగారెడ్డిలను సన్మానించారు. రిటైర్డ్ టీచర్లు ప్రసాద్, బాలరాజు, విశ్వనాథరాజులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో యాదగిరీశ్వరరావు, ఎంఈవోలు సూరయ్యరెడ్డి, సత్యనారాయణదొర , ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, సర్పంచ్ రమణి, తహసీల్దార్ కే. సత్యన్నారాయణ, యూటీఎఫ్ నాయకులు ఉదయ్, రమణ, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



గంగవరం స్కూల్ అసిస్టెంట్ రాధాకుమారిని సత్కరిస్తున్న కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులు



ముంచంగిపుట్టులో గురువులను సన్మానిస్తున్న హెచ్‌ఎం లక్ష్మీ తదితరులు



చింతపల్లిలో ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు



గంగవరంలో రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న తహసీల్దార్ శ్రీనివాసరావు



వై.రామవరంలో అవార్డు గ్రహీతలను సన్మానిస్తున్న అధికారులు



తోటపల్లిలో ఉపాధ్యాయుల వేషధారణలో విద్యార్థినులు



మారేడుమిల్లిలో అవార్డులతో ఉపాధ్యాయులు



రాజవొమ్మంగిలో ఉపాధ్యాయులను సన్మానిస్తున్న అధికారులు



దుంబ్రిగుడలో రాధాకృష్ణన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్ స్వామినాయుడు

పౌష్టికాహారంతో ఆరోగ్యం

హుకుంపేట: మండల కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో బాలచంద్రమణిదేవి ఆధ్వర్యంలో గురువారం పోషణ మాసోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసీడీఎస్ పీడీ సూర్యలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఇందులో భాగంగా చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ సూర్యలక్ష్మి మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు పోషక విలువలున్న ఆహారం తీసకోవాలని సూచించారు. ఎంపీపీ కూడా రాజుబాబు, ఎంపీడీవో వెంకటరావు, వైద్యాధికారి డాక్టర్ మోహన్‌రెడ్డి, సర్పంచ్ సమిడ వెంకటపూర్ణిమ, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు విశ్వేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పెదబయలు: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం–1లో పౌష్టికాహార మాసోత్సవాలు నిర్వహించారు. జీవన్‌కుమార్, కొండమ్మ తదితరలు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడదాం

పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు

గూడెంకొత్తవీధి: జగనన్న హయాంలో ఐదేళ్ల రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు సక్రమంగా, సకాలంలో అమలుచేశారని, ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలేవీ నెరవేర్చే అవకాశాలు కనిపించడం లేదని పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు అన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన తల్లికి వందనం..రైతులకు పెట్టుబడి సాయం..విద్యార్థులకు ఆర్థిక చేయూత వంటి ఊసే లేదని ఆయా వైఫల్యాలన్నీ ప్రజల్లోకి తీసుకువెళ్లాల్సిన బాధ్యత వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలపైనే ఉందన్నారు. వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ విభాగ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికైన తరువాత తొలిసారిగా ఆయన గురువారం గూడెం కొత్తవీధి వచ్చారు. ఈసందర్భంగా ఆయన పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశంలో మాట్లాడారు. ఎన్నిఒడిదుడుకులు ఎదురైనా పార్టీని వీడేది లేదన్నారు. కార్యకర్తలు, నాయకులు సమన్వయంతోనే ఉండి ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడికక్కడ నిలదీయాలన్నారు. నాయకులు జల్లి సుధాకర్, ఎంపీపీ బోయిన కుమారి, బొబ్బిలి లక్ష్మణ్, సర్పంచ్‌లు, రామకృష్ణ, సుభద్ర, వీరేంద్ర ప్రసాద్, వైస్ ఎంపీపీ దేముడు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు

పారిశుధ్య పనులకు ప్రాధాన్యం

ఎటపాక: పంచాయతీ కార్యదర్శులు, ఇంజినీరంగ్ సహాయకులతో డీఎల్‌పీవో రాఘవన్ గురువారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. తాగునీటి ట్యాంకులను 15 రోజులకొకసారి శుభ్రం చేయాలని, అందుకు ఖర్చును ఒకటో తేదీన ఇంజినీరింగ్ సహాయలకు ఇవ్వాలని సూచించారు. మలేరియా నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎంపీడీవో బాపన్నదొర తదితరులున్నారు.

సమస్యలు పరిష్కరించాలి

రంపచోడవరం: వెలుగు యానిమేటర్ల సమస్యలపై సీఐటీయూ ఆధ్వర్యంలో ఐటీడీఏ ఎదుట గురువారం ఆందోళన నిర్వహించారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షురాలు మట్ల వాణిశ్రీ మాట్లాడుతూ వీవోఏలకు జీతాలు లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఐటీడీఏ ఏవో రమణ, ఏపీడీ శ్రీనివాసరావులకు యానిమేటర్లు సమస్యలపై వినతి పత్రం ఇచ్చారు. వారు స్పందించి వారం రోజుల్లో సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

కలెక్టర్ దినేష్‌కుమార్

పాడేరు: వైద్య శాఖలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరు అంకితభావంతో పనిచేయాలని కలెక్టర్ దినేష్ కుమార్ అన్నారు. ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సమావేశం మందిరంలో మెడికల్ కళాశాలలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న భోధన, భోదనేతర సిబ్బంది, జిల్లా ఆస్పత్రి సిబ్బందితో గురువారం సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ మెడికల్ కళాశాల, జిల్లా ఆస్పత్రిలో ఖాళీల వివరాలను, అందుబాటులో ఉన్న వైద్య పరికరాలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. జీతాలు, అలవెన్సులు, పోస్టుల ఖాళీల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రోగులకు నాణ్యమైన మెరుగైన వైద్య చికిత్సలు కల్పించాలన్నారు. రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతివారం జాయింట్ కలెక్టర్ జిల్లా ఆస్పత్రిని సందర్శించి వైద్య సేవలపై పర్యవేక్షించాలన్నారు.

మెడికల్ కళాశాల పనులు వేగవంతం చేయాలి

అనంతరం మెడికల్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించి పనుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ దినేష్‌కుమార్

ఇటీవల నేషనల్ మెడికల్ కౌన్సిల్ ఈ ఏడాది నుంచే ఎంబీబీఎస్ తరగతులకు అనుమతించిన నేపథ్యంలో వేగవంతం చేయాలన్నారు.

మెడికల్ కళాశాల నిర్మాణంలో పూర్తి కానున్న తరగతి గదులు, డైనింగ్ హాల్, వసతిగృహాల పనులు పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు. పనులు వేగవంతం చేయాలని అవసరమైతే జిల్లా యంత్రాంగం నుంచి సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అక్టోబర్ 1వ తేదీన ప్రారంభం నాటికి సిద్ధం చేయాలని ఏపీఎస్ఎంఐడీసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హేమలత, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విశ్వమిత్ర, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు సూచనలు



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు

చింతపల్లి: మండలంలోని చౌడుపల్లి, బయలు కించంగి, గంజిగుడ గ్రామాలను చింతపల్లి వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు డాక్టర్ బయ్యప్పరెడ్డి, డాక్టర్ బాల హుస్సేన్ రెడ్డి గురువారం సందర్శించారు. పంటలను పరిశీలించారు. వర్షాల వల్ల వరి పంటకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఎకరాకు 20 కిలోల యూరియా మరియు 15కిలోల పొటాష్ ఎరువులను వేయాలని సూచించారు. తెగులు నివారణకు పొటాస్ వేసి ఆ తర్వాత పలుచగా నీరు పెట్టాలన్నారు. ఎండు తెగులు నివారణకు లీటరు నీటికి మూడు గ్రాములు బ్లెట్టాక్స్, 10 లీటర్ల నీటికి ఒక గ్రాము స్ట్రెప్టోమైసిన్ కలిపి పంటపై పిచికారీ చేయాలని రైతులకు శాస్త్రవేత్తలు సూచించారు.

పశు బీమాపై అవగాహన



మాట్లాడుతున్న జేడి నరసింహులు

అరకులోయ రూరల్: స్థానిక ప్రాంతీయ పశు సంవర్ధకశాఖ కార్యాలయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ జేడీ నరసింహులు మాట్లాడుతూ పశు బీమాపై రైతులకు అవగాహన కల్పించాలని అరకులోయ, డుంబ్రిగుడ, అనంతగిరి మండలాల సిబ్బందికి సూచించారు. ప్రమాదశాత్తు మృతి చెందిన పశువులకు రూ.15వేలు, గొర్రెలు, మేకలకు రూ.6వేల బీమా వర్తింస్తుందన్నారు. గ్రామాల్లో గోకులం షెడ్లు ఏర్పాటుచేస్తామన్నారు. గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. ఏడీ రాజారవికుమార్, పశువైద్యాధికారులు గణేష్, సీన్నయ్య, సందీప్, రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతంలో మరిన్ని సేవా కార్యక్రమాలు

గంగవరం: గిరిజన ప్రాంతంలో ఎల్ఐసీ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని రాజమహేంద్రవరం సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.సంధ్యారాణి తెలిపారు. జీవిత బీమా సంస్థ వార్షికోత్సవ వారోత్సవాల సందర్భంగా గురువారం గంగవరం మండలం కొరమగొందిలో వంద గిరిజన కుటుంబాలకు రూ.70 వేల విలువైన నిత్యావసర సరకుల కిట్లను మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ సాహుతో కలిసిన ఆమె పంపిణీ చేశారు. గోకవరం బ్రాంచ్ మేనేజర్ కె.విద్యాసాగర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంధ్యారాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బీమా ఆవశ్యకతను తెలుసుకోవాలన్నారు. అనంతరం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలిక ఉన్నత పాఠశాలలో జరిగిన ఉపాధ్యాయ దినోత్సవంలో ఆమె పాల్గొని పాఠశాల హెచ్‌ఎం రామకృష్ణ, డిప్యూటీ వార్డెన్ లావణ్య, సోషల్ టీచర్ ఉమాదేవి, సీనియర్ టీచర్ లక్ష్మి తదితరులను సన్మానించారు. పాఠశాలలో చదువుకునే పేద మెరిట్ విద్యార్థులకు ఎల్ఐసీ ద్వారా గోల్డెన్ జూబ్లీ స్కాలర్‌షిప్ అందిస్తామని, దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. బాలికోన్నత పాఠశాలలో పదో తరగతిలో ర్యాంకర్లకు ప్రోత్సాహక నగదు బహుమతులు అందజేస్తామన్నారు. విద్యార్థినులతో కలిసి ఎస్‌డీఎం సాంస్కృతిక థింసా నృత్యం చేశారు. సీఆర్ఎం మేనేజర్ వై.శ్రీనివాసరావు, ఓఎస్ మేనేజర్ రేఖ, సేల్స్ మేనేజర్ బి.శ్రీనివాస్, ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి కోదండరామ్ తదితరులు పాల్గొన్నారు.



గిరిజనులకు నిత్యావసర సరకుల కిట్లు అందిస్తున్న సంధ్యారాణి, సత్యనారాయణ సాహు

'నిధుల స్వాహా అవాస్తవం'

ముంచంగిపుట్టు: మండలంలోని బీట గ్రామంలో జీపీఎస్‌టీడబ్ల్యూ పాఠశాలలో ఎటువంటి నిధులు స్వాహా జరగలేదని ఏటీడబ్ల్యూవో కె.స్వర్ణలత స్పష్టం చేశారు.గురువారం బీట పాఠశాలలో నిధుల స్వాహా అనే ఆరోపణలపై గ్రామస్తుల సమక్షంలో విచారణ చేపట్టారు.బ్యాంక్ ఖాతా పుస్తకాలను పరిశీలించారు. సీఆర్‌పీలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలలో రికార్డులు తనిఖీ చేస్తున్న ఏటీడబ్ల్యూవో స్వర్ణలత

వినాయక విగ్రహాల పంపిణీ

అడ్డతీగల: వివిధ ధార్మిక సంస్థల ఆధ్వర్యంలో బీజేపీ అరకు పార్లమెంటరీ కన్వీనర్ బి.వి.భారతి సహకారంతో గురువారం అడ్డతీగలలో వినాయకుని మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జీవామృతంతో పంటలకు మేలు

కొయ్యూరు: మండలంలోని రేవళ్లలో గురువారం పోలంబడిలో భాగంగా ఏవో ఉమాదేవి జీవామృతం తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవామృతం ద్వారా మొక్కలకు సోకే పురుగు నాశమవుతందని, పంట ఏపుగా పెరుగుతుందన్నారు. సర్పంచ్ వెంకటలక్ష్మి, వ్యవసాయ సిబ్బంది రూప, ఉష, సతీష్, ఎన్‌టీవో నిర్వాహకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

ఎటపాక: గోదావరికి వరద పెరగనున్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ పృథ్వీ హెచ్చరించారు. రానున్న 24 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని దీని కారణంగా గోదావరికి మరింత వరద పెరిగే సూచనలున్నట్టు తెలిపారు. ఏమైనా ఇబ్బందులు కలిగితే ఎటపాక కంట్రోల్ రూం నంబర్లు 9121108465, 9849576639 కు ఫోన్ చేయాలని సూచించారు.

52 మందికి వైద్య పరీక్షలు

రాజవొమ్మంగి: మండలంలోని వట్టిగెడ్డ ఆరోగ్య మందిర్ వద్ద గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో 52 మందికి వైద్య పరీక్షలు చేసినట్టు 104 డీఈవో శ్రీనివాస్ చెప్పారు.

రేషన్ సక్రమంగా అందజేయాలి

చింతపల్లి: మండలంలోని చౌడుపల్లి పంచాయతీ కేంద్రంలో ప్రభుత్వం ద్వారా సరఫరా చేస్తున్న రేషన్‌ను తహసీల్దార్ రామకృష్ణ గురువారం పరిశీలించారు. నిత్యావసర సరకులను సక్రమంగా పంపిణీ చేయాలన్నారు.

గంజాయి అనర్థాలపై అవగాహన

జి.మాడుగుల: గంజాయి సాగు వీడి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి వ్యవసాయాభివృద్ధి చెందాలని సీఐ సీహెచ్.వెంకటరావు, ఎస్ఐ శ్రీనివాసరావు, ఎంపీపీ కళ్యాణి తెలిపారు. ఎవారు మాట్లాడుతూ గంజాయి సాగు, రవాణా వంటి వాటికి రైతులు దూరంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఏవో పాత్రుడు, ఎంపీటీసీ సభ్యులు విజయకుమారి, అప్పారావు, ఎల్.అప్పలరాజు, సర్పంచ్ కిముడు రాంబాబు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు మత్స్యకొండంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

పాల డబ్బాల అందజేత

దుంబ్రిగుడ: తల్లపాలకు దూరమైన ఆరు నెలల చంటి పాపకు ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా ఉచితంగా పాల డబ్బాలను ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర, అరమ పంచాయతీ సర్పంచ్ కిల్లో ముల్ల, యూనిటీ ఫర్ చారిటీ ట్రస్టు సుభ్యరాలు నీలిజోస్పిన్ అందజేశారు.

సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

అరకులోయ రూరల్: మండల కేంద్రంలోని ఏరియా ఆస్పత్రి వద్ద గురువారం కార్మికులతో కలిసి వారి సమస్యలపై ఏఐటీయూసీ ఆందోళన నిర్వహించి నిరసన తెలిపారు. ఏఐటీయూసీ జిల్లా కో–కన్వీనర్ అమర్ మాట్లాడుతూ ఆస్పత్రి కార్మికుల జీతాల్లో ప్రైవేట్ ఏజెన్సీలో కోత విధిస్తున్నాయన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామన్నారు.

మొక్కలు నాటాలి

అరకులోయ రూరల్: మండల కేంద్ర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఎన్ఎస్ఎస్. బోటనీ విభాగం ఆధ్వర్యంలో గురువారం 150 మొక్కలను నాటారు. ప్రిన్సిపాల్ డాక్టర్ భరత్‌కుమార్ నాయక్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా తీసుకోవాలని కోరారు. నాగబాబు, అనితకుమారి, గణేష్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

అరకులోయ రూరల్: పట్టణంలోని పలు ప్రాంతాల్లో సీఐ హిమగిరి గురువారం పర్యటించారు. ఆయన మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల్లో భాగంగా మండపాల ఏర్పాటుకు పోలీసుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. పోలీసులు,గ్రామస్థులు పాల్గొన్నారు.